ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 24.0


నూజివీడు కోట గుర్రాల గేటు

చలో.. ఆంధ్రా మైసూరు

» నూజివీడు దసరా వేడుకలకు 111 ఏళ్లు
» విజయదశమి రోజున అంగరంగ వైభవంగా ఊరేగింపు

నూజివీడు టౌన్, అక్టోబరు 10 : దసరా ఉత్సవాల నిర్వహణలో ఆంధ్రా మైసూరుగా ప్రసిద్ధి చెందిన నూజివీడుకు 111 ఏళ్ల చరిత్ర ఉంది. ఏడు సంస్థానాలకు రాజధానిగా బాసిల్లిన నూజివీడు రాచరిక కోటలకు నిలయంగా ఉంది. తమ కోటలను శత్రువుల బారి నుంచి రక్షించి ప్రజలందరిని చల్లగా చూసేందుకు మహిషాసురమర్థిని అమ్మవారిని ప్రతిష్ఠించి ఆలయాన్ని నిర్మించారు. అయితే ఈ ఆలయం కోట ప్రాకారంలో నిర్మించడంతో కాలక్రమేణా ఆ ఆలయం పేరు కోట మహిషాసురమర్థిని అమ్మవారి ఆలయంగా ప్రసిది చెందింది. కాలక్రమేణ అమ్మవారితో పాటు వెంకటాచల స్వామి కోటశివాలయం, రాజగోపాలస్వామి ఉత్సవమూర్తులకు దసరా పర్వదినాన నగరోత్సవ కార్యక్రమాన్ని సంబరాలతో నిర్వహించాలని ఉయ్యూరు ఎస్టేట్ జమీందారులు నిర్ణయించారు. డాక్టర్ ఎమ్మార్ అప్పారావు తండ్రి రాజా మేకా వెంకటాద్రి అప్పారావు నాయకత్వంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా పైగా ఆయన నేతృత్వంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఏనుగ అంబారీపై వెంకటాచలస్వామి, కోట శివాలయం రాజగోపాలస్వామి ఆలయాలకు చెందిన ఉత్సవమూర్తులను నగర సంచారం చేయించేవారు. ఏనుగులతో పాటు ఒంటెలు, గుర్రాలు ప్రదర్శనలో ఉండేవి. కనక తప్పెట్లు, బుట్టబొమ్మలు, శక్తివేషాలు, కోలాట, భజన కార్యక్రమాలు, విచిత్ర వేషధారణలతో విజయదశమి పండుగ రోజున భారీ ఊరేగింపుతో నిర్వహించేవారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్ర నలు మూలల నుంచి జమీందారులు, పురనాధీశులు తరలివచ్చేవారు. నందనం తోట వద్ద జమ్మికొట్టి వెంకటాద్రి అప్పారావు బహదూర్ ఈ ఉత్సవాలను ప్రారంభించే వారు. అదే ఆనవాయితీ ఆయన వంశపారంపర్యంగా ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం ఆయన వారసులు ఎం.ఎం.ఆర్.వి అప్పారావు ఉత్సవాలను ప్రారంభిస్తున్నారు. 1952లో అప్పటి ఉయ్యూరు ఎస్టేట్ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల నిర్వహణ బాధ్యతను కమిటీకి అప్పగించడంతో పరిమిశెట్టి రామకృష్ణ, చలపతిరావు అధ్యక్షతన ఉత్సవాల నిర్వహణకు స్పోర్టింగ్ క్లబ్‌ను ఏర్పాటు చేయగా దసరా ఉత్సవాల నిర్వహణ బాధ్యతను ఆ క్లబ్ చేపట్టింది. వారి తదనంతరం బొబ్బిలి కొండలరావు, బాలకృష్ణ అధ్యక్షులుగా పనిచేయగా, తదుపరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రామిశెట్టి మురళీకృష్ణ నాయకత్వంలో స్పోర్టింగ్ క్లబ్ ఈ దసరా ఉత్సవాలను నిర్వహిస్తోంది.

క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ ఆధ్వర్యంలో చెడుగుడు పోటీలను 72 ఏళ్లగా నిర్వహిస్తున్నారు. 1952లో స్పోర్టింగ్ క్లబ్ ఏర్పడగా, నాటి నుంచి అఖిల భారత స్థాయి చెడుగుడు పోటీలను నిర్వహిస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం వరకు ఈ క్రీడా పోటీలను తిలకించేందుకు ఇతర జిల్లాల నుంచి వేలాదిగా క్రీడాభిమానులు వచ్చేవారు. క్రీడలను చూసేందుకు టిక్కెట్లు విక్రయించేవారు. తదనంతరం ఆహ్వాన జట్లతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా పోటీలు నిర్వహిస్తున్నారు.

ఉత్సవాలకు సర్వం సిద్ధం : ఈవో

నూజివీడు : నూజివీడు దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు దేవదాయ ధర్మదాయశాఖ ఈవో అలివేణి తెలిపారు. కోటమహిషాసురమర్థిని ఆలయం నుంచి విజయదశమిని పురస్కరించుకుని శనివారం రాత్రి 8 గంటలకు ఆయుధపూజ, 10 గంటలకు నగరోత్సవ కార్యక్రమాన్ని తీన్మార్, కోలాటం, కత్తిసాము, కర్రసాము, సన్నాయిమేళం, హంస వాహనంపై నగరోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎంఎంఆర్‌వీ అప్పారావు పాల్గొంటారని తెలిపారు.


సిద్ధమవుతున్న బుట్టబొమ్మలు



దుర్గాదేవిగా.. కుంకుళ్లమ్మ

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఎనిమిదో రోజు గురువారం అమ్మవారు దుష్టులను సంహరించి, భక్తులను కాపాడే దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. సింహ వాహనాన్ని అధిరోహించి, అష్టభుజాలతో, ఆయుధ ధారిణియై, ఉగ్ర రూపంలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. దుర్గాదేవి అలంకరణలో ద్వారకా తిరుమల క్షేత్రదేవత కుంకుళ్లమ్మ దర్శనమిచ్చారు.

- ద్వారకా తిరుమల

'టెట్'కు 43 మంది గైర్హాజరు

ఏలూరు అర్బన్, అక్టోబరు 10 : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ల్లో భాగంగా గురువారం ఉదయం పరీక్షకు 185 మంది అభ్యర్థులకు 160 మంది, మధ్యాహ్నం 185 మందికి 167 మంది హాజరయ్యారని డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు నమోదు కాలేదన్నారు.

4,275 దరఖాస్తులు

ఏలూరు క్రైం, అక్టోబరు 10 : జిల్లాలోని ఏడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేయబోయే 144 మద్యం షాపులకు గురువారం రాత్రి 7.30 గంటల వరకు మొత్తం 4,275 దరఖాస్తులు వచ్చాయి. గురువారం ఒక్క రోజే 421 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు జిల్లాలో ఏలూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 343, చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 643, భీమడోలు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 959, జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 818, పోలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 498, నూజివీడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 559, కైకలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 455 దరఖాస్తులు వచ్చాయి.

పండుగ ముసురు..!

» జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలు
» పగటి ఉష్ణోగ్రతలూ అధికమే.. కనబడని చలి

ఏలూరు సిటీ, అక్టోబరు 10 : ఒకపక్క శీతాకాలం వచ్చింది. ఆశ్వయుజమాసంలో చలి తీవ్రత మొదలవుతూ ఉంటుంది. అయితే ఈసారి వాతావరణంలోని భారీ మార్పులతో వర్షాకాలం ఇంకా కొనసాగుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాల జోరు కొనసాగుతోంది. పగలు భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా సాయంత్రం వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని ఉరుములు, మెరుపులు, పిడుగులతో భారీగా వర్షం కురుస్తోంది. ఇంత వర్షం కురుస్తున్నా రాత్రి సమయాల్లో ఉక్కబోత తగ్గడం లేదు. సాధారణంగా వినాయక చవితి సమయంలో పండుగ ముసురు కొనసాగుతుంది. ఇప్పుడు మాత్రం దసరా సమయంలోను పండుగ ముసురు కొనసాగడం విచిత్రంగా పేర్కొనవచ్చు. ఒకపక్క సార్వా సాగులో కొన్ని ప్రాంతాల్లో వరి కోతలు మొదలవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గడచిన 24 గంటల్లో లింగపాలెం మండలంలో 29.4 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లాలో సరాసరి వర్షపాతం 5.6 మి.మీ నమోదైంది. నిడమర్రు 27.8, కలిదిండి 22.8, ఉంగుటూరు 16.4, పోలవరం 15.8, మండవల్లి 12.6, ముదినేపల్లి 7.6, కామవరపుకోట 6.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

'ప్రజలతో ఎమ్మెల్యే'కు వినతుల వెల్లువ

ప్రతీ దరఖాస్తును పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే రోషన్ కుమార్


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడి, అక్టోబరు 10 : పట్టణంలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ గురువారం నిర్వహించిన 'ప్రజలతో ఎమ్మెల్యే' ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు వెల్లువలా వచ్చాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లింగపాలెం మండలంలో ఇటీవల ప్రారంభించారు. అయితే చింతలపూడి మండలంలో ఊహించని స్పందన వచ్చింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరగాల్సిన ఈ దరఖాస్తుల స్వీకరణ మధ్యాహ్నం 3.30 గంటల వరకు కొనసాగింది. మొత్తం 693 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పెన్షన్ కోసం 297, ఇళ్ల నిర్మాణానికి 160, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, భూ సమస్యలపై 145, విద్యుత్‌కు సంబంధించి 27, పోలీస్ శాఖకు సంబంధించి ఎనిమిది, ఇతర శాఖలకు సంబంధించి 56 దరఖాస్తులు వచ్చాయి. మధ్యలో వర్షం పడినా, ఫిర్యాదుదారులు కొందరు వెనక్కి వెళ్లినా వర్షంలోనూ దరఖాస్తులు స్వీకరించారు. తీగలవంచ, భట్టువారిగూడెం గ్రామాలకు చెందిన నడవలేని స్థితిలో ఇద్దరు దివ్యాంగులు ఆటోల్లో రాగా ఎమ్మెల్యే స్వయంగా వారి వద్దకు వెళ్లి వారి సమస్యను తెలుసుకుని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దరఖాస్తులన్నీ ప్రజాహితం కోసం జనహిత యాప్‌లో నమోదు చేసి వాటికి పరిష్కారం చూపుతామన్నారు. వచ్చేవారం జంగారెడ్డిగూడెం, తర్వాత కామవరపుకోట మండలాల్లోను ప్రజావేదికలు నిర్వహిస్తామన్నారు. ప్రతీ సోమవారం మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అధికారులు వినతులు స్వీకరిస్తున్నా ఎమ్మెల్యే నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ స్పందన రావడం గమనార్హం. కార్యక్రమంలో కూటమి నాయకులు జె.ముత్తారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాధారాణి, రైతు నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మాటూరి వెంకట్రామయ్య, కె.రాజారెడ్డి, జనసేన నాయకుడు చీదరాల మధుబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు డీలా!

షాపుల రేషనలైజేషన్ ప్రక్రియతో చిక్కులు

» వైసీపీ పాలనలో పౌర సరఫరాల వ్యవస్థ నిర్వీర్యం
» సరఫరా లేక, కమీషన్లు రాక డీలర్ల అగచాట్లు
» ప్రస్తుతం కార్డుల సంఖ్య తగ్గిస్తే కష్టమంటూ ఆవేదన



ఏలూరు రూరల్, అక్టోబరు 10 : గత ప్రభుత్వ అసమర్ధ విధానాలతో పౌర సరఫరాల సంస్థ నిర్వీర్యమై ఆదాయాలు పడిపోయి, అగచాట్లు పాలైన రేషన్ డీలర్లు ఇప్పుడు మరింత డీలా పడిపోయారు. ప్రభుత్వం రేషన్ షాపులకు రేషన్ కార్డులను కుదిస్తూ చేపట్టిన రేషనలైజేషన్ ప్రక్రియ వారికి శరాఘాతంగా మారింది. గత ప్రభుత్వ నిర్వాకంతో నామమాత్రంగా మారిన రేషన్ సరఫరా వ్యవస్థ ప్రభుత్వ నిర్ణయంతో మనుగడ కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది. గత ఐదేళ్లల్లో బియ్యం తప్ప మరే ఇతర సరుకులు సరఫరా చేసేందుకు అవకాశం తగ్గి కమీషన్లు తగ్గిపోయి అల్లాడుతున్న డీలర్లకు ఇప్పుడు రేషన్ కార్డులు తగ్గితే మరింత ఆదాయం పడిపోతుందని ఆవేదన చెందుతున్నారు.

కమీషన్ పెంచాలి

పౌర సరఫరాల వ్యవస్థలో ప్రక్షాళన మొదలు పెట్టిన ప్రభుత్వం తమ గోడు కూడా పట్టించుకోవాలి. మాకు వచ్చే ఆదాయం అంతంత మాత్రంగా ఉంటోంది. ఇప్పుడు కార్డులు తగ్గిస్తే నష్టపోతాం. ప్రస్తుతం కిలోకి రూపాయి లెక్కన ఇస్తున్న కమీషన్ సరిపోవడం లేదు. ఇప్పటికే ప్రభుత్వం ఒక్కో ఎండీయూ వాహనంపై నెలకు రూ.30 వేలకు పైగా ఖర్చు చేస్తోంది. ఆ ఖర్చును తగ్గించుకుని కమీషన్ పెంచాలి. కమీషన్ పెరగడంతో పాటు రేషన్ వ్యవస్థ గాడిలో పడుతుంది. డిపో నిర్వహణ ఖర్చులు పోను, కనీసం రూ.20 వేలు ఆదాయం వచ్చేలా చూడాలి. ప్రతి షాపునకు 600 నుంచి 850 కార్డులు ఉండేలా చేయాలి. మండలం యూనిట్‌గా కార్డులు సమం చేసి ప్రతి డీలర్‌కు న్యాయం చేయాలి.

- రాజులపాటి గంగాధరరావు, రేషన్‌డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



రేషనలైజేషన్ చిచ్చు

జిల్లాలో సుమారు 6,78,511 మంది కార్డుదారులకు రేషన్ సరఫరా చేసేందుకు సుమారు 1600 షాపులు ఉన్నాయి. వీటిని కూటమి ప్రభుత్వం రేషనలైజేషన్ చేయాలని నిర్ణయించింది. ఒక్కో రేషన్ షాపునకు గ్రామాల్లో 400 నుంచి 450 కార్డులు, పట్టణాల్లో 500 నుంచి 550, నగరాల్లో 600 నుంచి 650 షాపులు ఉండేలాగా ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా రేషన్ షాపును ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే తాత్కాలికంగా రేషనలైజేషన్ నిలుపుదల చేసినా ప్రభుత్వ తాజా నిర్ణయం కారణంగా తమ ఆదాయాలు పడిపోతాయని డీలర్లు ఆవేదన చెందుతున్నారు.

పడిపోయిన ఆదాయం

రేషన్ సరుకులు ప్రతినెల సరఫరా చేసేందుకు డీలర్లకు ఒక కిలోకు రూపాయి కమీషన్ ఇస్తున్నారు. ఒక్కో రేషన్ షాపులో సగటున 6 నుండి 10 టన్నుల బియ్యం సరఫరా అవుతుంది. 400 కార్డులు ఉండే షాపులో 7 టన్నుల రేషన్ బియ్యం సరఫరా అవుతుండగా, 600 కార్డులకు 10 టన్నులు సరఫరా అవుతోంది. కాగా డీలర్లకు 6 టన్నులు అయితే రూ.6వేలు, 10 టన్నులు అయితే రూ.10 వేలు ఆదాయం వస్తుంది. అరకిలో పంచదారకు 400 కార్డులకు రెండు క్వింటాళ్లు సరఫరా చేస్తారు. వీటికి రూ.300 కమీషన్ వస్తుంది. ఒక్కో షాపునకు రూ.6,200 నుంచి రూ.10 వేలకు మించి ఆదాయం రావడం లేదు. తమకు వచ్చే కమీషన్ అద్దెలు, నిర్వహణకే పోతుందని డీలర్లు వాపోతున్నారు.

పల్లె పండుగ..



ఉపాధి నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

» 14వ తేదీ నుంచి 20 వరకు శంకుస్థాపన వారోత్సవాలు
» జిల్లాలో 212.75 కిలోమీటర్ల మేర రూ.102.74 కోట్లతో 990 సీసీ రహదారులు
» గ్రామాల్లో అట్టహాసంగా వేడుకల ఏర్పాట్లు

ఏలూరుసిటీ, అక్టోబరు 10 : పల్లె పండుగను అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పల్లె పండుగ పేరిట రహదారుల శంకుస్థాపన వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం అయింది. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో రహదారులపై గుప్పెడు మట్టియినా వేసిన పాపాన పోలేద న్న విషయం అందరికీ విదితమే. ఎక్కడ చూసినా రహదారులు గోతులమయంతో దర్శనమిస్తున్నా యి. ఇక గ్రామాల్లో రహదారుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. గత ఐదేళ్లలో రహదారుల దుస్థితిని వైసీపీ ప్రజా ప్రతినిధులు పట్టించుకో దన్న విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతు న్నాయి. ఈ గోతుల రహదారులపై ప్రయాణిస్తూ ఎంతో మంది మృత్యువాత పడ్డారు. కొందరు గాయాలతో బయట పడ్డారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఆగస్టు 23న జిల్లాలో ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేశారు. ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పనిని కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పల్లె పండుగ వారోత్సవా లను నిర్వహించనున్నారు. ఉపాధి హామీ పనులతో పాటు మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో రహదారులు, డ్రెయిన్ల అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే కలెక్టర్ కె.వెట్రి సెల్వి ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవాల నిర్వహణపై జిల్లాలోని అధికారులకు దిశ, నిర్దేశం చేశారు.

గ్రామాల్లో రహదారుల అభివృద్ధి

జిల్లాలో పల్లె పండుగ సందర్భంగా వివిధ అభివృద్ధి పనుల వారోత్సవాలను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. జిల్లాలో ఈనెల 14 నుంచి 20 వరకు పల్లెపండుగ శంకుస్థాపన వారోత్సవాలను నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. జిల్లాలో పెద్ద ఎత్తున సీసీ రహదారులు ఏర్పాటుతో పాటు ఉపాధి కూలీలకు 100 రోజులు పనులు కల్పించే నిమిత్తం ఏర్పాట్లు చేశాం. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో నిర్వహించే పనులను, ఆగస్టు 23న గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులను చేపట్టనున్నాం. ప్రజల భాగస్వామ్యంతో ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశాం.

- కేవీ సుబ్బారావు, డ్వామా పీడీ

మొదటి దశలో చేపట్టే పనులు..

పల్లెపండుగ - శంకుస్థాపన వారోత్సవాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈనె 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మొదటి దశలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానంగా జిల్లాలో 212.75 కిలోమీటర్లు మేర 990 సీసీ రోడ్ల పనులను చేపట్టడానికి రూ.102.74 కోట్లు నిధులను కేటాయించారు. ఇవి గాక జిల్లాలో రూ.29 లక్షలతో మూడు చోట్ల కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయనున్నారు. పశువులు, గొర్రెలు, మేకల పెంపకానికి షెడ్లకు సంబంధించి 842 పనులను చేపట్టనున్నారు. దీనికి సంబంధించి రూ.18.55 కోట్లు ఉపాధి నిధులను కేటాయించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పండుగ వాతావరణంలో అన్ని పనుల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ పల్లెపండుగ కార్యక్రమాలు ప్రజా ప్రతినిధుల సమక్షంలో జరగాలని, ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

తీర్మానించిన పనులకే ఉపాధి నిధులు

జిల్లాలో పంచాయతీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నా జాతీయ ఉపాధి హామీ నిధులు ఆసరాగా నిలుస్తున్నాయి. అందుకే గ్రామాల్లో జరిగే అభివృద్ధి అంతా ఉపాధి నిధులతోనే జరుగుతోంది. ఇక ఈ సారి ఉపాధి హామీ నిధుల కేటాయింపును గ్రామసభల్లో తీర్మానించిన పనులకు మాత్రమే కేటాయించనున్నారు. ఇలా గ్రామాలను అభివృద్ధి చేయడానికి వీలుగా గ్రామాల్లో అట్టహాసంగా పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు.

ఉపాధి కూలీలకు 100 రోజుల పని

గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాల్లోనే ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. పని కోరిన 15 రోజుల్లో పనిని పొందే హక్కు కల్పించాల్సి ఉంది. నివాస గృహానికి ఐదు కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉంటే రోజు కూలీకి అదనంగా 10 శాతం వేతనం ఇవ్వాలి. ఈ పనుల నిర్వహణపై కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులతో సమీక్షించారు. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో వేతన జీవులు మరణించినా, లేదా పూర్తి అంగ వైకల్యానికి గురైనా ఆ కుటుంబానికి నష్ట పరిహారం అందించాలన్నారు. ఆగస్టు 23న జిల్లాలో ఒకే రోజున నిర్వహించిన గ్రామ సభ్లో తీర్మానించిన పనులన్నింటినీ పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో మరింత పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం, పెంచేందుకు పనులను అందరూ కలిసి పండుగ వాతావరణంలో భూమి పూజ చేయాలని, ప్రభుత్వ సంకల్పానికి అందరూ సహకరించాలన్నారు. సిమెంట్, బీటీ రోడ్లు, హార్టికల్చర్, ఫాంపాండ్స్, గోకులాలు, ట్రెంచ్‌లు తదితర పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు పల్లె పండుగలో నిర్వహించాల న్నారు. ప్రతి పంచాయతీలో ప్రజలకు కనిపించే విధంగా 2024-25 సంవత్సరం చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనులు వివరాలు తెలిపే సిటిజన్ నాలెడ్జ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పనులు పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలతో ఉండాలని అధికారులను ఆదేశించారు.

ముదినేపల్లి మండలంలో రూ.4.49 కోట్లతో రోడ్ల నిర్మాణం

ముదినేపల్లి, అక్టోబరు 10 : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించ తలపెట్టిన పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమాల నిర్వహణకు ముదినేపల్లి మండలంలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్టు మండల పంచాయతీ రాజ్ ఏఈ మహ్మద్ సాధిక్ పాషా తెలిపారు. ఈ వారోత్సవాల్లో మండలంలోని 32 గ్రామాల్లో రూ.4.49 కోట్లతో 60 అంతర్గత రహదారుల నిర్మాణాలను చేపట్టనున్నట్టు తెలిపారు. ఈనెల 15న పెదపాలపర్రు, వడాలి, ముదినేపల్లి గ్రామాల్లో శాసనసభ్యుడు డాక్టర్ కామినేని శ్రీనివాస్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.

దివ్యాంగుల క్రికెట్ పోటీలకు పశ్చిమ నుంచి ఇద్దరు

అత్తిలి, అక్టోబరు 10 : డీసీసీఐ, నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 25 వరకు రాజస్థాన్, ఉదయపూర్‌లో 24 రాష్ట్ర జట్లతో జాతీయ స్థాయి దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్ర దివ్యాంగుల రాష్ట్ర జట్టులో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ముప్పిడి కిషోర్‌బాబు, ఎండీ కాలిష్ ఎంపికైనట్టు జిల్లా కార్యదర్శి దాసం వెంకట దుర్గారావు తెలిపారు. రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ జట్టుకు ఫ్లైట్ టిక్కెట్స్, కిట్ సదుపాయాలను కల్పించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కేశినేని చిన్ని, గౌరవ కార్యదర్శి సానా సతీష్‌బాబు, డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ కమిటీ ఛైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణకి దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ తరపున కార్యదర్శి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు.



రెగ్యులర్ టైపిస్టు ఉత్తర్వులను అందజేసిన జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

జడ్పీలో టైపిస్టులకు రెగ్యులర్ ఉత్తర్వులు

ఏలూరుసిటీ, అక్టోబరు 10: జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల ద్వారా కండిషనల్ పద్ధతిపై నియామకం పొందిన టైపిస్టులు సీపీటీలో ఉత్తీర్ణత సాధించి నందున విధుల్లో చేరిన తేదీ నుంచి రెగ్యులర్ టైపిస్టులుగా నియమించారు. దానికి సంబంధించిన ఉత్తర్వులను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఉద్యోగులకు అందజేశారు. జడ్పీ సీఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ద్వారకాతిరుమల కొండపై తనిఖీలకు వచ్చిన వివిధ శాఖల అధికారులు

శేషాచలం కొండపై అధికారుల తనిఖీలు

ద్వారకాతిరుమల, అక్టోబరు 10: శ్రీవారి శేషాచలంపై ఉన్న దుకాణాలలో బాల కార్మికులు పనిచేస్తున్నారా అన్నదానిపై అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్ స్వేచ్ఛ పేరుతో టాస్క్‌ఫోర్స్, పోలీస్, లేబర్, ఎడ్యుకేషన్ శాఖల అధికారులు పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం గ్రామంలో సైతం ఈ తనిఖీలను జరిపి యజమానులకు హెచ్చరికలు చేశారు. 14 ఏళ్ల లోపు పిల్లలను పనుల్లో చేర్చుకోవడం నేరమని అలా పెట్టుకున్నవారిపై కేసు నమోదు చేస్తామని చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ

మానసిక వ్యాధుల చికిత్సకు 'టెలీమానస్'

అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కౌన్సెలింగ్ : డీఎంహెచ్‌వో

ఏలూరు అర్బన్, అక్టోబరు 10 : పని ప్రదేశాల్లో ఉద్యోగులతో పాటు, సాధారణ ప్రజలు మానసిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందడానికి ఫోన్ ద్వారా ఉచితంగా ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ తెలిపారు. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం (ఎన్ఎంహెచ్‌పీ)లో భాగంగా గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యసిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 'దేశ జనాభాలో 15 శాతం మంది మానసిక వ్యాధులతో బాధ పడుతున్నారు. మానసిక ఒత్తిళ్లవల్ల చిన్న వయస్సులోనే బీపీ, సుగర్, గుండెపోటు వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. ప్రతీ ఏడుగురు విద్యార్థుల్లో ఒకరు తేలికపాటి నుంచి తీవ్రమైన మానసిక రుగ్మతలకు గురవుతున్నారు. వీటిని నియంత్రించేందుకు లేదా నివారించేందుకు మానసిక ఆరోగ్యాన్ని ప్రాధాన్యతాంశంగా ప్రపంచ ఆరోగ్యసంస్థ ఈ ఏడాదిని ప్రత్యేకించింది. మానసిక వ్యాధులకు చికిత్స, కౌన్సెలింగ్ నిమిత్తం ఏలూరు లోని సర్వజన ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో ప్రత్యేక విభాగాన్ని అందుబాటులోకి తెచ్చాం. ఉచిత ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కోసం 'టెలిమానస్' ఫోన్ నెంబరు 14416కు ఫోన్ చేయాలి' అని సూచించారు. ఎన్ఎంహెచ్‌పి, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్రకృష్ణ మాట్లాడుతూ టెలిమానస్ ఫోన్ నెంబరు సెలవుల రోజుల్లో సైతం 24 గంటలూ పనిచేస్తుందని వివరించారు. ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ చేస్తూనే సమస్య తీవ్రతను బట్టి సిబ్బంది పరిష్కారాన్ని సూచిస్తారన్నారు. పని ప్రదేశాల్లో మానసిక ఆరోగ్యం నిమిత్తం తొలుత జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులకు ఆయా జిల్లా కార్యాలయాల వారీగా కౌన్సెలింగ్‌ను రాగల పదిరోజుల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణను రూపొందించామన్నారు. డీఎంహెచ్‌పీ సైకాలజిస్టు శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ తిరుపతిస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఉభయగోదావరి జిల్లాల ఇన్‌చార్జి చిరంజీవి

కూటమి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

ఉంగుటూరు అక్టోబరు 10 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఉమ్మడి గోదావరి జిల్లాల పరిశీలకుడు వేపాడ చిరంజీవి కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన సమన్వయ కర్త వట్టి పవన్‌కుమార్, పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి పుప్పాల హరీష్, ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రతిపాదనలో ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ , కూటమి నాయకుడు నోచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గుడ్ అన్నా వెరీ గుడ్ అన్నా ఆంగ్లంలో మంచిది..చాలా మంచిది అనే అర్థాలున్నాయని అందరికీ తెలుసు. ఆరోగ్యానికి మంచిది కాబట్టే గుడ్డుకి ఆ పేరు వచ్చిందని అనుకోవచ్చేమో...వయసుతో నిమిత్తం లేకుండా అన్ని వయసుల వారికి ఆరోగ్యాన్నిచ్చే గుడ్డు గురించి తప్పని సరిగా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆరోగ్యవంతమైన సమాజం కావాలంటే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి. ప్రపంచ వ్యాప్తంగా గుడ్డు వినియోగించే వారిలో భారతదేశం మూడో స్థానంలో ఉండగా చైనా మొదటి స్థానంలో ఉంది. మన రాష్ట్రం గుడ్ల ఉత్పత్తిలో బౌల్ ఆఫ్ ఎగ్స్‌గా పేరు పొందింది. 1996లో ఇంటర్నేషనల్ ఎగ్ కమిషన్ ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని ప్రారంభించింది. ప్రతీ ఏడాది అక్టోబరు రెండో శుక్రవారం ఈ దినోత్సవం నిర్వహిస్తారు. - పోలవరం




గుడ్డు.. వెరీ గుడ్ !

నేడు ప్రపంచ గుడ్డు దినోత్సవం

సాధారణంగా ప్రతి మనిషి తమ దైవందిన కార్యక్రమాల్లో ఆరోగ్యవంతంగా ముందుకు సాగడానికి కేలరీలనబడే శక్తి ఉత్పాదకాలు అవసరం. గుడ్లు తినడం వల్ల మన శరీరానికి కావలసిన కేలరీలు అందుతాయి. గుడ్డు శరీర బరువుని సమతుల్యంగా ఉంచుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉండే విధంగా శరీరానికి శక్తినిస్తుంది. మానసిక ఒత్తిడిని దూరం చేసి మానసిక స్థితిని బలోపేతం చేస్తుంది. శరీరంలో కొవ్వు శాతాన్ని తగ్గిస్తుంది. బీపీ, షుగర్‌ని నియంత్రిస్తుంది. ఎముకలు గట్టిగా ధృడంగా తయారయ్యేందుకు తోడ్పడుతుంది. గుండెపోటు సమస్య, నరాల బలహీనత రాకుండా కాపాడు తుంది. పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగడానికి ఉపయోగ పడు తుంది. అందుకే పిల్లలకు, బలహీనంగా ఉన్నవారికి, ఆపరేషన్లు జరిగి నిస్సత్తువుగా ఉన్నవారికి, అనారోగ్యంతో ఉన్నవారికి, అంగన్వాడీల్లో గర్భిణులు, బాలింతలకు, శిశువులకు శరీరానికి శక్తి అందడం కోసం గుడ్డును ఆహారంగా అందిస్తుంటారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం ప్రాంతాల్లో కోళ్ళ ఫారాల ద్వారా గుడ్ల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుంది. ఇతర జిల్లాలకు గుడ్ల ఎగుమతి విస్తారంగా జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో 60 శాతం జనాభా నిత్యం గుడ్డును వినియోగిస్తున్నట్లు అంచనాలు చెబుతున్నాయి.

ఎవరు ఎన్ని గుడ్లు తినాలి

20 నుంచి 50 సంవత్సరాల వయసు కలిగిన ప్రతిఒక్కరూ రోజుకి రెండు గుడ్లు ఆహారంగా తీసుకోవచ్చు. గుండె సమస్యలు, మధుమేహ సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. మిగిలిన వారు వారి శరీర బరువు, దైనందిన కార్యక్రమాలు శారీరక శ్రమ, ఆహారపు అల వాట్లను బట్టి గుడ్డును ఆహారంగా తీసుకోవాలి. 2 నుంచి 12 ఏళ్ల వయసు వారు రోజుకి ఒక గుడ్డు, క్రీడలు శారీరక శ్రమ కలిగించే ఇతర పనులు చేసే వారైతే రెండు గుడ్లు ఆహారంగా తీసుకోవచ్చు. ఆడవారిలో పీరియడ్లు సంబంధిత బలహీనతల మార్పులకు అనుగుణంగా మూడు గుడ్లను ఆహారంగా తీసుకోవచ్చు. 20 నుంచి 50 సంవత్సరాల వయసువారికి శారీరక ఆరోగ్యం, శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లు ఆధారంగా 1 నుంచి 2 రెండు గుడ్లను ఆహారంగా



ఒక గుడ్డులో ..70 నుంచి 80 కేలరీలు, 6 నుంచి 7 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 190 గ్రాముల కొలెస్ట్రాల్ ఉంటాయి. నరాల బలహీనతను దూరం చేసి ఎముకలు ధృడత్వానికి లవణాలు, పొటాషియం, ఐయోడిన్, ఫాస్పరస్, జింక్, సెలీనియం, అయాన్, రిబోఫ్లేవిన్ పుష్కలంగా ఉంటాయి. మనిషి శరీరానికి కావలసిన 30 శాతం విటమిన్లను ఒక గుడ్డు అందజేస్తుంది. గుడ్డులో విటమిన్లు ఎ, డి, ఇ, కె, బి1, బి2, బి3, బి5, బి6, బి9, బి12 లు, మాంసపు కృత్తులు, అమైనో ఆమ్లాలు ఉంటాయి.

ఆరోగ్యానికి కేరాఫ్..

తీసుకోవచ్చు. 50 వయసు పైబడి వారికి ఎముకల ఆరోగ్యం, కండరాల ఆరోగ్యం కోసం వారానికి 4 లేదా 5 గుడ్లు మాత్రమే తీసుకోవాలి. మధుమేహం, గుండె జబ్బులు, గ్యాస్ సమస్యలు ఉన్నవారికి డాక్టర్ల సూచనల మేరకు గుడ్లను ఆహారంగా ఇవ్వాలి. గుడ్లను తీసుకునే విషయంలో రుతువులను సైతం పరిగణలోకి తీసుకోవాలి చలికాలం సూర్య రశ్మి ద్వారా మన శరీరానికి డి విటమిన్ అవసరత పెరుగుతుంది. కాబట్టి వయసు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని 1 నుంచి 2 గుడ్లు ఆహారంగా తీసుకోవచ్చు. వేసవి కాలం ఎండతీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గుడ్డు తీసుకునే విషయాలలో మార్పులు చేసుకోవాలి. గుడ్డుని ఏ విధంగా తిన్నా పచ్చిగా తీసుకున్నా పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి.

గుడ్లలో రక రకాలు :

మన రాష్ట్రంలో ఎక్కువ శాతం కోడి గుడ్లు , తర్వాత బాతు గుడ్లు వినియోగంలో ఉన్నాయి. పెరటి కోళ్ళు పెట్టే గుడ్లు, కోళ్ళ ఫారాల నుంచి బాతుల పెంపకం దారుల నుంచి దిగుమతి అయ్యే గుడ్లు మాత్రమే వినియోగిస్తున్నారు. పలుచోట్ల బ్రౌన్ గుడ్లు, ఆర్గానిక్ గుడ్లు, ఒమేగా 3 గుడ్లు, విటమిన్ గుడ్లు అమ్మకాలు వినియోగాలు జరుగుతున్నాయి.వాటి ఉత్పత్తి కోసం ప్రత్యేకమైన ఫారాలలో కోళ్ళకు ఆయా పోషకాలు అందే ఆహారాన్నిందించి గుడ్లను ప్రొసెస్ చేసి ఉత్పత్తి చేస్తున్నారు. సాధారణంగా మన దేశంలో నాటు కోడి గుడ్లు వినియోగించే వారు. నాటుకోడి గుడ్లు ఉత్పత్తి తక్కువగా ఉండడంతో ఫారం కోడి గుడ్లను ప్రస్తుతం వినియోగిస్తున్నారు. మన జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో బాతుల పెంపకం ఉన్న చోట్ల బాతు గుడ్లను వినియోగిస్తున్నారు.

నాటుకోడి గుడ్డు సైజులో చిన్నగా ఉండి బ్రౌన్ కలర్‌లో 40 గ్రాముల బరువు మాత్రమే ఉంటుంది ఐనప్పటికీ పోషకాలు మెండుగా ఉంటాయి, లోపల సొన ముదురు పసుపు పచ్చ రంగులో ఉంటుంది. ఫారం కోడి గుడ్లు 50 నుంచి 60 గ్రాముల బరువు కలిగి నాటుకోడి గుడ్డుకి సమంగా పోషకాలు ఉంటాయి. లోపల సొన లేత పసుపు రంగులో ఉంటుంది. బాతు గుడ్లు ఆకారంలో సైజులో నాటుకోడి గుడ్లు, ఫారం కోడి గుడ్ల కంటే పెద్దగా ఉండడమే గాక పోషకాలు కూడా అదనంగా ఉంటాయి. బాతుగుడ్డు 100 గ్రాముల నుంచి 120 గ్రాముల బరువు ఉంటుంది. లోపల సొన పసుపు ఎరుపు మిశ్రమ రంగులో ఉంటుంది. రుచిలో మామూలు గుడ్ల కంటే మెరుగ్గా ఉంటుంది.

అనారోగ్యం దరిచేరదు



గుడ్డులో పోషకాలు ప్రతి మనిషి శరీరానికి అవసరం. శరీరానికి కావలసిన విటమిన్లు, ప్రోటీన్లు, దాతువులు గుడ్లలో పుష్కలంగా ఉంటాయి. రోజువారీగా గుడ్లను ఆహారంగా తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు దరి చేరవు. ఆరోగ్యంగా ఉంటారు. అందుకే స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు, శిశువులకు గుడ్లు పంపిణీ చేస్తున్నారు. ప్రతి మనిషి తమ ఆరోగ్య పరిస్థితులు, బరువు ఆధారంగా రోజూ గుడ్డును ఆహారంలో తీసుకోవాలి.
- డాక్టర్ కృష్ణంరాజు, ఎండీ, పోలవరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం

రోజూ గుడ్డు ఉండాల్సిందే



భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాను. శారీరక శ్రమ అధికంగా ఉండడం వల్ల త్వరగా అలసిపోకుండా రోజూ గుడ్డు తీసుకుంటున్నాను. ప్రాథమిక విద్య చదువుకుంటున్న మా పిల్లలకు కూడా నిత్యం ఒక గుడ్డును ఆహారంగా ఇస్తున్నాను. గుడ్డు తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమ స్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నాను.
- దనాని అప్పారావు, పోలవరం



ఆకివీడు రైతు బజారులోకొనుగోలుదారులకు ఆయిల్ ప్యాకెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు

ధరల తగ్గింపునకు ప్రభుత్వం చర్యలు

ఆకివీడు, అక్టోబరు 10 :సామాన్యులకు నిత్యావసర సరుకులను తక్కువ ధరలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. అయి-భీమవరం టర్నింగ్ సమీపంలోని గాయత్రి కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన రైతు బజారును గురువారం ఆయన ప్రారంభించారు. రైతుబజారులో పామాయిల్, కంది పప్పు, కూరగాయలు ఉల్లిపాయలు, టమాటాలు తదితర సరుకులు తక్కువ ధరలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. డీఎస్‌వో సరోజనమ్మ, సివిల్ సప్లయి డీఎం శివరామ ప్రసాద్, తహసీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు ఉన్నారు.

నేడు పాలకొల్లులో చౌక ధరల డిపో ప్రారంభం

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 10 : నిత్యావసరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో శుక్రవారం ఉదయం పాలకొల్లు అడబాల థియేటర్ పక్కన మున్సిపల్ కాంప్లెక్స్‌లో చౌకధరల షాపును మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రారంభిస్తున్నట్టు తహసీల్దార్ దుర్గాకిషోర్ తెలిపారు. మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖలు నిర్వహించే ఈ షాపులో కిలో టమెటా రూ. 50, ఉల్లిపాయలు కిలో కర్నూలు రకం రూ. 32, మహారాష్ట్ర రకం రూ. 47లకు, వంట నూనె లు పామాయిల్ 850 గ్రాముల ప్యాకెట్ రూ.119, సన్‌ఫ్లవర్ 910 గ్రాముల ప్యాకెట్ 127లకు లభిస్తాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



ఈఈకి బోకే అందిస్తున్న లైన్‌మేన్లు

అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నరసాపురం, అక్టోబరు 10 : డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకుమార్‌ను కలసి వినతిపత్రం అందించారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న తమకు నేరుగా సంస్థ నుంచి జీతాల చెల్లించాలని, హెల్త్ సౌకర్యం, కారణ్య నియామకాలు, జీతాల పెంపు వంటి పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వీటిపై స్పందించిన ఈఈ వీటిని సంస్థ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నాయకులు గోపాల్, లీలా కృష్ణ, నానాజీ, కృష్ణ, శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

► కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరికుమార్‌రాజు

గణపవరం, అక్టోబరు 10: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పని చేసి పార్టీకి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు అన్నారు. పిప్పర పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆదేశాల మేరకు త్వరలోనే నియోజకవర్గ సమన్వయ కర్తలను నియమిస్తామన్నారు. కష్టకాలం నుంచి పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలతో పదవులు ఎవరికి కేటాయించాలో చర్చించి ఆ పేర్లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ దేవకుమార్

కొరియర్ ద్వారా డ్రగ్స్

అన్నవరం సమీపంలో సాధువుల నుంచి గంజాయి

రాజానగరం మండలం జి.యర్రంపాలెం శివారులో బర్త్‌డే పార్టీ..

మాదకద్రవ్యాలు సేవిస్తున్న నలుగురి అరెస్టు

రాజానగరం, అక్టోబరు 10: యువత ఆన్‌లైన్ మాయాజాలం ఉచ్చులో చిక్కుకుపోతున్నారు. ఒకప్పుడు మహానగరాలకు మాత్రమే పరిమితమైన మాదకద్రవ్యాల వినియోగం, పబ్ సంస్కృతి నేడు పట్టణాలకు వ్యాపించింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం జి.యర్రంపాలెం గ్రామ శివారులో ఇటీవల పోలీసులకు పట్టుబడిన డ్రగ్స్ కలకలమే అందుకు నిదర్శనం. రాజమహేంద్రవరం ఇన్‌చార్జి డీఎస్పీ జి.దేవకుమార్, సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ మనోహర్‌తో కలిసి గురువారం రాజా నగరం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన దేవభక్తుల దినేష్, వేమన విక్రమ్ రాధా గగన్, బాలం అజయ్, దువ్వనబోయిన పుష్పరాజు స్నేహి తులు. వీరిలో దినేష్‌కు మరో స్నేహితుడు పవన్‌కుమార్‌లకు ఎండీఎంఏ డ్రగ్స్, అజయ్, పుష్పరాజులకు గంజాయి తాగే అలవాటుంది. ఈ నేపథ్యంలో ఈనెల 10న దినేష్ పుట్టినరోజు వేడుకలను తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం జి.యర్రంపాలెం పరిధిలోని భూపాలపట్నం-యర్రం పాలెం రోడ్డు పక్కన ఉన్న సిరా స్టూడియో స్పేస్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాట్లు చేసుకున్నారు. దినేష్, పవన్‌లు ఎండీఎంఏ డ్రగ్స్ కోసం గగన్ ద్వారా టెలిగ్రామ్ యాప్‌లో వచ్చే లింక్స్ ద్వారా డ్రగ్స్ విక్రయించే వారిని తెలు సుకుని వారి నుంచి రూ.32 వేలు విలువచేసే క్రిప్టో కరెన్సీ ద్వారా 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి డీటీడీసీ కొరియర్ ద్వారా ఢిల్లీ నుంచి తాడేపల్లిగూడెం తెప్పించుకున్నారు.అజయ్, పుష్పరాజ్‌లు అన్నవరం రైల్వేస్టేషన్ సమీపంలోని సాధువుల నుంచి సుమారు 50 గ్రాముల గంజాయి తెచ్చుకున్నారు. వీటికి తోడు వీరంతా కలిసి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 5 రెడ్ లేబుల్ లిక్కర్ ఫుల్ బాటిల్స్ అక్రమంగా తెచ్చు కుని కారులో పార్టీ చేసుకుంటున్న తరుణంలో రాజానగరం పోలీసులకు సమాచారం అందింది. దీంతో సంఘటనా స్థలానికి చేరుకోగా, అప్పటికే పవన్‌కుమార్ పరారవగా, మిగిలిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 50 గ్రాముల గంజాయి, కర్ణాటక రాష్ట్రానికి చెందిన 5 లిక్కర్ ఫుల్ బాటిళ్లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలను, జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల నిఘా ఉంచాలని డీఎస్పీ దేవకుమార్ విజ్ఞప్తి చేశారు.

క్రైమ్ కార్నర్

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

ఔట్ సోర్సింగ్ డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించిన డీఎం

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 10 : ఆర్టీసీ బస్సు ఢీకొని భిక్షాటన చేసే వృద్ధురాలు జల్లి ముత్తమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందింది. జంగారెడ్డిగూడెం మండలం మంగిశెట్టిగూడెం గ్రామానికి చెందిన జల్లి ముత్తమ్మకు నలుగురు ఆడపిల్లలు. ఇద్దరు మగపిల్లలు.అందరికీ వివాహాలు జరిగాయి. ముత్తమ్మ తన ఇంటి వద్ద ఒంటరిగా ఉంటూ భిక్షాటన కోసం జంగారెడ్డిగూడెం వచ్చి వెళుతూ ఉంటుంది. గురువారం బస్టాండులో భిక్షాటన చేసుకుని ఇన్ గేటు నుంచి బయటకు వెళ్తుండగా రాజమండ్రి నుంచి జంగారెడ్డిగూడెం బస్టాండులోకి వస్తున్న ఆర్టీసీ బస్సు ముత్తమ్మను ఢీకొట్టింది. బస్సును అజాగ్రత్తగా నడిపిన అవుట్ సోర్సింగ్ డ్రైవరు ప్రసాద్‌ను విధుల నుంచి తొలగించినట్లు జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధరరావు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

దేవరపల్లిలో వృద్ధుడి మృతి

దేవరపల్లి, అక్టోబరు 10: ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో చెక్కా కాశీ విశ్వనాథం (71) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామానికి చెందిన చెక్కా కాశీవిశ్వనాథం తన కుమార్తె దేవరపల్లిలో ఉండటంతో రెండేళ్ళ నుంచి ఇక్కడే ఉంటున్నారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో దేవరపల్లి మండలం యర్నగూడేనికి బ్యాంకు పనిమీద ఆయన వెళ్ళారు. దేవరపల్లి వచ్చేందుకు రోడ్డు పక్కన నిరీక్షిస్తుండగా నిడదవోలు నుంచి జంగారెడ్డిగూడెం వెళుతున్న ఆర్టీసీ బస్సు కాశీ విశ్వనాథాన్ని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయం కావడంతో ప్రైవేటు అంబులెన్స్‌లో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. అతని భార్య సోమేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుమార్తె ఇంటికి వెళ్లి వచ్చేసరికి చోరీ

ఏలూరు క్రైం, అక్టోబరు 10 : ఇంటికి తాళం వేసి కుమార్తె ఇంటికి వెళ్ళి వచ్చేటప్పటికి దొంగలు ఆ ఇంటి తాళాలు పగులగొట్టి నగదు అపహరించుకుపోయారు. ఏలూరు చోడిదిబ్బలో రెళ్ళ మోహనరావు తన కుటుంబంతో జీవిస్తున్నాడు. వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 9వ తేదీ రాత్రి ఉద్యోగానికి వెళ్ళగా అతని భార్య రేణుకాదేవి ఏలూరు కొత్తపేటలో ఉన్న తన కుమార్తె ఇంటికి వెళ్లింది. గురువారం ఉదయం ఇంటికి వచ్చేటప్పటికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువా కూడా పగులగొట్టి ఉంది. బీరువాలోని 30 వేల రూపాయల నగదు అపహరణకు గురైనట్లుగా గుర్తించి ఏలూరు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య, భర్తల తగాదా..ఉరేసుకుని భర్త ఆత్మహత్య

ఆకివీడు, అక్టోబరు 10 : భార్యా భర్తల తగాదాతో మనస్థాపం చెంది భర్త చున్నీతో ఉరి వేసుకొని చనిపోయాడు. ఆకివీడు మాదివాడ సమీపానికి చెందిన ఇంటి వినయ్‌కుమార్, మేరీమాత ఏడేళ్ల క్రితం ప్రేమించుకొని వివాహం చేసుకున్నారు. బుధవారం ఇద్దరూ గొడవ పడ్డారు. గురువారం ఉదయం వినయ్‌కుమార్ ఎప్పటికీ తలుపులు తెరవకపోవడంతో తెరిచి చూడగా చున్నీతో ఉరేసుకొని చనిపోయి ఉన్నాడు. వినయకుమార్ తండ్రి విజయ్‌రాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ హనుమంతు నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ వ్యర్థాల వాహనం పట్టివేత



పెదపాడు, అక్టోబరు 10 : చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు చికెన్ వ్యర్థాలను తరలిస్తుండగా రాజుపేట, గుడిపాడు గ్రామాల వద్ద తనిఖీలు నిర్వహించి ఒక ఐషర్ వాహనాన్ని, ఒక ట్రాక్టరును పట్టుకున్నట్లుగా పెద పాడు ఎస్సై కట్టా శారద సతీష్ తెలిపారు. వాహనాలను స్వాధీనం చేసుకుని వాటిలోని చికెన్ వ్యర్థాలను గొయ్యి తీసి పూడ్చి పెట్టించారు. వాహన, చెరువు యజమానులతో పాటుగా డ్రైవర్లపై కేసు నమోదు చేసి నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు.

లారీ ఢీకొని భవాని భక్తునికి గాయాలు

ఉంగుటూరు అక్టోబరు 10: జాతీయ రహదారిపై ఉంగుటూరు మండలం కైకరం శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో కాశుపు మణికంఠసాయి అనే భవాని భక్తుడుకి గాయాలయ్యాయి. విజయవాడ అమ్మవారి ఆలయానికి వెళ్తుండగా చేబ్రోలు నుంచి భీమడోలు వైపు వెళ్తున్న కోళ్ల లారీ ఢీకొట్టడంతో మణికంఠ సాయి కాలుకు తీవ్ర గాయమైంది. హైవే అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

బాల కార్మికులతో పనులు చేయిస్తే జరిమానా, జైలు

ఆకివీడు, అక్టోబరు 10 : బాల కార్మికులతో పనులు చేయించుకుంటే చట్ట ప్రకారం సుమారు రూ.50వేలు, ఆరు నెలలు జైలుశిక్ష పడే అవకాశం ఉంటుందని లేబర్ ఆ ఫీసర్ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలో లేబర్ ఆఫీసర్, పోలీసులు, విద్యాశాఖ, ఎన్జీవో క్రాఫ్ అధికారులు కలిసి హోటల్స్, రెస్టారెంట్లు, మెకాని క్ షాపులు, దుకాణాల్లో తనిఖీలు చేసి మాట్లాడారు. యువతను పనుల్లో పెట్టుకోవాలంటే పదో తరగతి సర్టిఫికెట్, వయస్సు సర్టిఫికెట్ ఆధారంగానే ఉద్యోగంలో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, విద్యాశాఖ విక్రమ్ ఉన్నారు.

14న ఐటీఐలో అప్రంటిస్ మేళా

ఏలూరు అర్బన్, అక్టోబరు 10: సత్రంపాడు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ఈ నెల 14న ఉదయం 9 గంటల నుంచి పీఎంఎన్ఏఎం అప్రంటిస్ మేళా నిర్వహిస్తున్నట్టు ఐటీఐ ప్రిన్సిపాల్ పి.రజిత గురువారం తెలిపారు. జిల్లాలోని పారిశ్రామిక సంస్థలు తమ కంపెనీల్లో ఉద్యోగ నియామకాలకు హాజరవుతాయని వివరించారు. ఎస్ఎస్‌సీ పాస్/ఫెయిల్, ఐటీఐ డిప్లమా లేదా ఏదైనా వృత్తివిద్యాకోర్సు చేసిన అభ్యర్థులు అప్రంటిస్ మేళాకు హాజరుకావచ్చన్నారు. విద్యార్హత, ఇతర ధ్రువపత్రాలు, ఐడీ ప్రూఫ్, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఐటీఐ కార్యాలయ ఫోన్ నెంబరు 08812-230269లో సంప్రదించాలన్నారు.

అనారోగ్యంతో ప్రయాణికుడి మృతి

ఏలూరు క్రైం, అక్టోబరు 10: అనారోగ్యంతో బాధపడుతున్న ప్రయాణికుడు ఏలూరు బస్టాండ్‌లో మృతి చెందాడు. తాడేపల్లిగూడెం మండలం పాతూరులో సుబ్రమణ్యేశ్వర స్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న రంకిరెడ్డి శ్రీనివాస చక్రవర్తి అలియాస్ చిన్న (45)కు వివాహం కాలేదు. అనారోగ్యంతో ఉంటున్నాడు. ఈనెల 9న ఏలూరు కొత్త బస్టాండ్ 15కు వచ్చాడు. బస్టాండ్‌లో 15వ నెంబర్ ప్లాట్ ఫాం ఐరన్ బెంచీపై కూర్చుని మృతి చెందాడు. గురువారం ఉదయం ఈ సమాచారం ఏలూరు త్రి టౌన్ పోలీసులకు అందడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనారోగ్యంతో మృతి చెందాడని ప్రాథమికంగా గుర్తించారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు రూరల్, అక్టోబరు 10: నగర, రూరల్, ఆటో కార్మికులకు, హనుమాన్ జంక్షన్, అప్పనవీడు, ఆటో కార్మికుల మధ్య ట్రాన్స్‌పోర్టు వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ గురువారం పాత బస్టాండు నుంచి ఆటోలతో విజ్ఞాపన యాత్ర నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సముద్రాల లీలాకృష్ణ, గౌరవ అధ్యక్షుడు గూడవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు నగరం, రూరల్ ఆటో కార్మికులు సుమారు 5వేల మంది జీవనోపాధి పొందుతున్నారని, ఏలూరు నుంచి అనేక ప్రాంతాలకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. హనుమాన్‌జంక్షన్, అప్పనవీడు నుండి ఏలూరు వచ్చే ఆటో కార్మికులకు నగరంలో మెయిన్ బజారు, కర్లవంతెన, ఫైర్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో వారికి ట్రాన్స్‌పోర్టు సక్రమంగా కల్పించినట్లు తెలిపారు. ఏలూరు ఆటో కార్మికులు జంక్షన్, అప్పనవీడు, ట్రాన్స్‌పోర్టు చేసేటప్పుడు సౌకర్యాలు లేకుండా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఏలూరు ఆటో కార్మికుల పై దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించుకుందామని సీఐటీయూ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ సమస్య పరిష్కార మార్గంగా కార్మిక సంఘాలు ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సెక్రటరి బాబురావు, ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, సీతారాం, బి.అప్పారావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డీపీవోను కలిసిన కంప్యూటర్ ఆపరేటర్ సంఘ నేతలు



డీపీవోకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

ఏలూరు రూరల్, అక్టోబరు 10: జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కె.అనురాధను ఏపీ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఉమ్మడి జిల్లా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను డీపీవో దృష్టికి తీసుకువెళ్ళారు. పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనం రూ.15వేల నుంచి రూ.18,500 పెంచటం జరిగిందని, పెంచిన జీతాన్ని కమిషనర్ ఇచ్చిన జీవోను క్రిందిస్థాయి పంచాయతీల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గారావు, కోశాధికారి లావణ్య, కార్యదర్శులు డి.ఆదిత్య, ఎస్.కె వల్లీబాబా, జి.ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన డీపీవో, డ్వామా పీడీ

ఏలూరు సిటీ, అక్టోబరు 10: ఇటీవల జరిగిన బదిలీల్లో జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన కె.అనూరాధ, డ్వామా పీడీగా నియమితులైన కె.వెంకట సుబ్బారావు గురువారం జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీని కలిశారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలుపై జడ్పీ చైర్‌పర్సన్‌తో చర్చించారు. డీపీవో, అనూరాధ, డ్వామా పీడీ సుబ్బారావు జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీకి పూల మొక్క అందించారు.

రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సమావేశం

ఏలూరు క్రైం, అక్టోబరు 10: స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ జిల్లా కార్యాలయంలో చైర్మన్ బీవీ.కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశాన్ని నిర్వహించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే రక్తదాన శిబిరాలు, తలసేమియా బాధిత చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స, ఉచిత వైద్య శిబిరాలు, గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలలో టార్పాలిన్లు, కిచెన్ సెట్లు, హైజీన్ కిట్లు, దుప్పట్లు వంటి సహాయక సామగ్రి తదితర అంశాలపై చర్చించామన్నారు. అనంతరం రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటం నివాళులర్పించారు. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటన్నారు. ఆయన ఆస్తిలో ఎక్కువ శాతం సామాజిక సేవా కార్యక్రమాలకే వినియోగించిన గొప్ప మానవతామూర్తి రతన్‌టాటా అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కెవి సీతారామ్, రేవూరి శివ ప్రసాద్, వరప్రసాదరావు, సభ్యులు ఆర్ఎస్ఆర్ బుజ్జి, బిఆర్‌సిహెచ్ నారాయణ, టి.రామారావు, పాలడుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

జంగారెడ్డిగూడెం,అక్టోబరు 10: పాత బస్టాండు సమీపంలో బెల్ట్ షాపు పై పోలీసులు గురువారం దాడి చేశారు. 79 మద్యం క్వార్టర్ సీసాలను సీజ్ చేసి ఒకరిపై కేసు నమెదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

కలప అక్రమ రవాణా

జంగారెడ్డిగూడెం పట్టణంలో అనుమతి లేకుండా ట్రాక్టర్లపై కలప తరలిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆరు ట్రాక్టర్ల యజమానులకు అపరాధ రుసుం వేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

ఫైనాన్స్ సిబ్బంది పై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రైవేటు ఫైనాన్స్ కంపె నీలో కస్టమర్లు చెల్లించిన నగదును కంపెనీ సిబ్బంది సొంతానికి వాడుకున్నారు. నలుగురు సిబ్బందిపై కంపెనీ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

లారీ కార్మికులను ఆదుకోవాలి

కుక్కునూరు, అక్టోబరు 10: లారీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. మండలంలోని ఇబ్రహీంపేట ఇసుక ర్యాంప్ నుంచి జరిగే ఇసుక సరఫరాను స్థానిక లారీలతో రవాణా చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి సాయికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కుక్కునూరులో డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇసుక ర్యాంప్‌లలో బయట ప్రాంతాల నుంచి వచ్చిన లారీలతో ఇసుక రవాణా జరుగుతుందన్నారు. స్థానికంగా ఉంటున్న లారీలకు పనులు లేకపోవడంతో డ్రైవర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్థానిక లారీ కార్మికులకు అవకాశం కల్పించాలన్నారు. వలి బాషా, ఎల్లయ్య, మల్లేష్, రవి, కాశి, నాగరాజు, నిర్మల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యలు సత్వరం పరిష్కరించాలి

పెదవేగి, అక్టోబరు 10: ప్రజల సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నక్కా సూర్యచంద్రరావు దుగ్గిరాల కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అక్రమాలను అదుపుచేసి, ప్రజల్లో నమ్మకం కలిగించాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

దుర్గాదేవి



దుర్గాదేవి అలంకరణలో అంబికాదేవి, సౌభాగ్యలక్ష్మి, కనకదుర్గ, బావిశెట్టిపేట్టలో విలాసినిదేవి

ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 10: దేవీ నవరాత్రుల సందర్భంగా గురువారం దుర్గాష్టమి పురస్కరించుకుని నగరంలో పలుచోట్ల అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అంబికాదేవి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు చేశారు. సత్రంపాడు సౌభాగ్యలక్ష్మీదేవి, పత్తేబాద కనకదుర్గమ్మ, పవరుపేట కాశీ అన్నపూర్ణాదేవిని దుర్గాదేవిగా అలంకరించారు. బావిశెట్టివారిపేటలోని కనకదుర్గాంబ విలాసినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

● ఏలూరు రూరల్: దక్షిణపు వీధి మార్కేండేయస్వామి, మాదేపల్లి రోడ్డులో కనకదుర్గమ్మ, కొత్తూరు ఆలయాల్లో అమ్మవారు దుర్గాదేవిగా కొలువుదీరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నగిరెడ్డి కాశీనరేష్, రెడ్డిగౌరీశంకర్, రవి, యుద్ధం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై శ్రద్ధ వహించాలి : గన్ని

ఏలూరు రూరల్, అక్టోబరు 10: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ నమోదుపై శ్రద్ధ వహించాలని కూటమి పార్టీల శ్రేణులకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. పవర్‌పేట క్యాంపు కార్యాలయంలో గురువారం కూటమిపార్టీల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌ను నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు పార్టీల కేడర్ సమైక్యంగా పనిచేసి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్‌ను అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. పారిశ్రామికవేత్త రతన్‌టాటా మృతికి నివాళులర్పించారు.



నాయకులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే చంటి, గన్ని వీరాంజనేయులు

దివ్యాంగులకు ఉచిత న్యాయసహాయం

ఏలూరు క్రైం, అక్టోబరు 10: మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఏమైనా ఆస్తులు ఉన్నా వాటిని పొందడానికి ఎదురయ్యే సమస్యలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ అన్నారు. ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతంలో ఉన్న మిషనరీ ఆఫ్ చారిటీ నిర్వహించే మానసిక విభిన్న ప్రతిభావంతుల హోమ్‌ను ప్రపంచ మానసిక విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పొందడంలో సమస్యలు ఎదురైలే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ వెంకటేశ్వరరావు, సంస్థ యాజమాన్యం పలువురు పాల్గొన్నారు.

సమస్యలు సత్వరం పరిష్కరించాలి : చింతమనేని

పెదవేగి, అక్టోబరు 10: పెద్ద కష్టమే వస్తే తప్ప ప్రజలు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగరని, అలాంటివారిపట్ల మర్యాదగా ప్రవర్తించడంతో పాటు సత్వరం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రజలకు నమ్మకం, గౌరవం ఏర్పడుతుందన్నారు. ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నక్కా సూర్యచంద్రరావు దుగ్గిరాల కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభాకర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో కొంతమంది పోలీసుల కారణంగా పోలీస్ వ్యవస్థపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారన్నారు. ప్రజల నమ్మ కాన్ని తిరిగి నిలబెట్టుకుని పోలీస్ శాఖ కోల్పోయిన ప్రతిష్ఠను తిరిగి నిలబెట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ కొంతమంది పోలీసులు తమ వైఖరిని మార్చుకోవడంలేదని, అలాంటి వారివల్లే పోలీస్‌శాఖకు మచ్చ వచ్చిందని, అలాంటివారిని ఉపేక్షించవద్దని ఆయన చెప్పారు. గతంలో జిల్లాలో పనిచేసిన అనుభవం ఇప్పుడు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, అవినీతి, అక్రమాలను అదుపుచేసి, ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని కలిగించాలని, ఆ దిశగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్టీ నాయకులు బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, పర్వతనేని రామకృష్ణ, మాగంటి నారాయణప్రసాద్, తలకొండ జమలయ్య, లావేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగానికి రతన్ టాటా పితామహుడులాంటివారని, ఆయన మృతి తీరని లోటని, దేశం ఒక గొప్ప పారిశ్రామికవేత్తను కోల్పోయిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.



దుర్గాదేవిగా రాట్నాలమ్మ, గుండుగొలను భ్రమరాంబ, మహాగౌరిగా చల్లాలమ్మ

దుర్గాదేవిగా రాట్నాలమ్మ

పెదవేగి, అక్టోబరు 10: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని రాట్నాలకుంట రాట్నాలమ్మ గురువారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఒకచేతిలో త్రిశూలం, మరొక చేతిలో ఖడ్గం, మరో రెండు చేతుల్లో శంఖుచక్ర, గదాయుధాలను ధరించి, పులి వాహనంగా రాట్నాలమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

● నిడమర్రు: దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు చానమిల్లిలో పల్లాలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలో మందలపర్రు, భువనపల్లి, నిడమర్రు, పెదనింద్రకొలను గ్రామాలలో సామూహిక పూజలు నిర్వహించారు.

● ఉంగుటూరు: దసరా ఉత్సవాలలో భాగంగా ఉంగుటూరు గ్రామదేవత చల్లాలమ్మ గురువారం మహాగౌరిగా భక్తులకు దర్శినమిచ్చారు. కైకరం, చేబ్రోలు, నారాయణపురం, గోపినాథపట్నం, బాదంపూడి తదితర గ్రామాలలో భవాని పీఠాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొంది. గోపినాథపట్నంలో ఎమ్మెల్యే ధర్మరాజు అమ్మవారిని దర్శించుకున్నారు.

● భీమడోలు: గుండుగొలను, పూళ్ళ, భీమడోలు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం నాటికి ఉత్సవాలు 8వ రోజుకు చేరుకున్నాయి. గుండుగొలనులో భ్రమరాంబ మల్లేశ్వరిస్వామి ఆలయంలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు సత్వరం పరిష్కరించాలి : చింతమనేని

పెదవేగి, అక్టోబరు 10: పెద్ద కష్టమే వస్తే తప్ప ప్రజలు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగరని, అలాంటివారిపట్ల మర్యాదగా ప్రవర్తించడంతోపాటు సత్వరం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రజలకు నమ్మకం, గౌరవం ఏర్పడుతుందన్నారు. ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నక్కా సూర్యచంద్రరావు దుగ్గిరాల కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభాకర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కొంతమంది పోలీసుల కారణంగా పోలీస్ వ్యవస్థపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారన్నారు. ప్రజల నమ్మకాన్ని తిరిగి నిలబెట్టుకుని పోలీస్‌శాఖ కోల్పోయిన ప్రతిష్ఠను తిరిగి నిలబెట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ కొంతమంది పోలీసులు తమ వైఖరిని మార్చుకోవడంలేదని, అలాంటి వారివల్లే పోలీస్‌శాఖకు మచ్చ వచ్చిందని, అలాంటివారిని ఉపేక్షించవద్దని ఆయన చెప్పారు. గతంలో జిల్లాలో పనిచేసిన అనుభవం ఇప్పుడు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, అవినీతి, అక్రమాలను అదుపుచేసి, ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని కలిగించాలని, ఆ దిశగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, పర్వతనేని రామకృష్ణ, మాగంటి నారాయణప్రసాద్, తలకొండ జమలయ్య, లావేటి శ్రీనివాసరావు, నంబూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా

పారిశ్రామిక రంగానికి రతన్ టాటా పితామహుడులాంటివారని, ఆయన మృతి తీరని లోటని, దేశం ఒక గొప్ప పారిశ్రామికవేత్తను కోల్పోయిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఎంతోమంది పారిశ్రామికవేత్తలు వచ్చారని, కానీ రతన్ టాటాను ఆ రంగగంలో ఒక విప్లవంగా చెప్పుకోవచ్చని ఆయన చెప్పారు. ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి, ఒక వ్యాపారవేత్తగా ఉద్భవించి, పారిశ్రామికవేత్తగా ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలిచిన దిగ్గజం రతన్ టాటా అని ప్రభాకర్ పేర్కొన్నారు. సామాజికి సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు.

వరిలో సస్యరక్షణతో మెరుగైన దిగుబడి

నిడమర్రు, అక్టోబరు 10: రైతులు వరిలో సరైన సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో ఎస్.గీతాదేవి అన్నారు. గురువారం దేవరగోపవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులకు సొసైటీల ద్వారా ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు ఎరువులు సబ్సిడీపై అందించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఏఈవో జ్యోతి, రవికుమార్, సాయిసూర్య హనుమంతు, ప్రకాష్ తదితరలు పాల్గొన్నారు.

భద్రకాళిని దర్శించుకున్న న్యాయాధికారి సత్యలత

ఉంగుటూరు: భద్రకాళి అమ్మవారిని తణుకు సీనియర్ సివిల్ న్యాయాధికారి కృష్ణ సత్యలత గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆదూరి రామదాసు, పాతూరి వంశీ జడ్జి కృష్ణ సత్యలతకు అమ్మవారి చీర, ప్రసాదాలు అందజేశారు.

నాగార్జున యూనివర్శిటీలో దూర విద్య

భీమడోలు, అక్టోబరు 10 : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య ప్రవేశానికి శ్రీరత్న డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని కో ఆర్డినేటర్ బాలు గురువారం తెలిపారు. ఈనెల 30 వరకూ గడువు ఉందని ఎంఎస్సి, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బయోలజీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్, మైక్రో బయోలజీ, బైకోలజీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భవాని భక్తులకు అల్పాహారం

భీమడోలు, అక్టోబరు 10: విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి కాలినడకన వెళ్లే భవాని భక్తులకు గుండుగొలను జాతీయ రహదారి సమీపంలో గ్రామస్తులు అల్పాహారం ఏర్పాటు చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు భక్తులకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, శిరిబత్తిన కొండబాబు, పుల్లయ్యనాయుడు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

జంగారెడ్డిగూడెం,అక్టోబరు 10: పాత బస్టాండు సమీపంలో బెల్ట్ షాపు పై పోలీసులు గురువారం దాడి చేశారు. 79 మద్యం క్వార్టర్ సీసాలను సీజ్ చేసి బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమెదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

కలప అక్రమ రవాణా

జంగారెడ్డిగూడెం పట్టణంలో అనుమతి లేకుండా కలప ట్రాక్టర్లపై తరలిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆరు ట్రాక్టర్ల యజమానులకు అపరాధ రుసుం వేసినట్లు ఎస్సై ఎస్‌కె.జబీర్ తెలిపారు.

ఫైనాన్స్ కంపెనీ సిబ్బందిపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో కస్టమర్లు చెల్లించిన నగదును కంపెనీ సిబ్బంది సొంతానికి వాడుకు న్నారు. నలుగురు సిబ్బందిపై కంపెనీ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కె.జబీర్ తెలిపారు.

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

జంగారెడ్డిగూడెం,అక్టోబరు 10: పాత బస్టాండు సమీపంలో బెల్ట్ షాపుపై పోలీసులు గురువారం దాడి చేశారు. 79 మద్యం క్వార్టర్ సీసాలను సీజ్ చేసి బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమెదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

కలప అక్రమ రవాణా

జంగారెడ్డిగూడెం పట్టణంలో అనుమతి లేకుండా కలప ట్రాక్టర్లపై తరలిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆరు ట్రాక్టర్ల యజమానులకు అపరాధ రుసుం వేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది పై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో కస్టమర్లు చెల్లించిన నగదును కంపెనీ సిబ్బంది సొంతానికి వాడుకున్నారు. నలుగురు సిబ్బందిపై కంపెనీ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు.

పోలవరంలో అన్న సమారాధన

పోలవరం, అక్టోబరు 10: పాత పోలవరంలో గురువారం గంగానమ్మ సంబరం సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. మత్స్యకారులు, వడ్డీలు గంగానమ్మ తెప్ప ఊరేగింపు సంబరం జరిగిన సందర్భంగా బిక్కుబాబా ఆలయం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడు వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దుర్గాదేవి దర్శనం

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు




జంగారెడ్డిగూడెం, చింతలపూడిలో దుర్గాదేవి అలంకరణ

చింతలపూడి, అక్టోబరు 10: దసరా ఉత్సవాల్లో భాగంగా వేగిలింగేశ్వరస్వామి ఆలయంలో దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి దుర్గాదేవిగా అలంకరణ చేసి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విశ్వనాథ ఆశ్రమంలో రాజరాజేశ్వరి అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ చేసి పూజలు చేశారు. ఉదయం చండీ హోమం, సాయంత్రం కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

● జంగారెడ్డిగూడెం: దసరా మహోత్సవాలలో భాగంగా గంగానమ్మ గురువారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ మాత దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. మహిళలు 108 రకాల పిండి వంటలతో అమ్మవారికి సారె సమర్పించారు. నూకాలమ్మ, విజయదుర్గ అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు.

● కామవరపుకోట: శ్రీలక్ష్మీహయగ్రీవ లలితాశ్రీ పీఠంలో లలితాదేవి అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు, సత్య శ్రీనివాసాచార్యులు, అర్చకులు శాంతి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై అలంకరించి గ్రామోత్సవం జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆడమిల్లి, తడికలపూడి, కళ్ళచెరువు, జీలకర్రగూడెం, రామన్నపాలెం, తదితర గ్రామాల్లో దేవీ నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. సామూహిక కుంకుమార్చనలు, లలితా పారాయణలు భక్తులు నిర్వహిస్తున్నారు.

● లింగపాలెం: దుర్గామాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో దేవినవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దుర్గామాత అవతారంలో భక్తులకు అమ్మవారు కనువిందు చేశారు. పలువురు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

● జీలుగుమిల్లి: దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని జీలుగుమిల్లి జగదాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ముత్తైదువులకు సామూహిక పూజలు, గోపూజల్ని అర్చకులు పి.ప్రసాద్, కె.చిరంజీవిశర్మ శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కెఎల్.ప్రసాద్ సభ్యులు ఉన్నారు.




లింగపాలెం, టి.నరసాపురంలో అమ్మవార్లు

● పోలవరం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలో కనకదుర్గ ఆలయాలలో ప్రత్యేక కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. గూటాల కనకదుర్గ ఆలయం, పట్టిసీమ మంగళ చండికా ఆలయం, పాతపట్టిసీమ, బంగారమ్మపేట, బస్ షెల్టర్ వద్ద కనకదుర్గ ఆలయాలలో మహిళలు విశేష పూజలు చేశారు. కొత్తపట్టిసీమ ఆలయంలో అర్చకులు వేదపండితులు ర్యాలీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు చండీహోమం నిర్వహించారు

● టి.నరసాపురం: శరన్నవరాత్రుల్లో దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. టినరసాపురం, బొర్రంపాలెం, వెలగపాడు, అప్పలరాజుగూడెం తదితర గ్రామాల్లో అమ్మవారు దుర్గమాత అవతారంలో ఉన్న అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సత్యసాయి కార్మికులు

కార్మికుల వేతన బకాయిలు ఇప్పించాలి

పోలవరం అక్టోబరు 10: కార్మికులకు ఎనిమిది నెలలుగా జీతాల బకాయిలు అందకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని గురువారం సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు మొర పెట్టుకున్నారు. సత్యసాయి మంచినీటి పథకం మెయింటెనెన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ జీతాలు అందక వడ్డీలకు అప్పులు చేసి ఇల్లు గడపవలసిన పరిస్థితులు నెలకొన్నాయని తమ సమస్యలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జీతాల బకాయిలు చెల్లింపు విషయంపై జిల్లా కలెక్టర్‌కు మెయిల్ ద్వారా సమాచారం పంపినట్లు తెలిపారు.



గిరిజనుల ఆరోగ్యంపై సూచనలిస్తున్న డాక్టర్ గంగాధర్

అచ్చియ్యపాలెంలో ఉచిత వైద్య శిబిరం

బుట్టాయగూడెం, అక్టోబరు 10: ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామం అచ్చియ్యపాలెంలో డాక్టర్ తెల్లం గంగాధర్ గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 167 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండల కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టరు తెల్లం గంగాధర్ స్వగ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు అభినందించారు. ఆమెన్ ట్రస్టు సహకారంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమెన్ ట్రస్టు వ్యవస్థాపకుడు కరెడ్డి అశోక్‌ను అభినందించారు. సర్పంచ్ కుంజం వెంకటేశ్వరావు, ఏఎంవో కె.శిరమయ్య, డాక్టరు దీపాంజలి, సిబ్బంది పాల్గొన్నారు.



ట్రైకార్ చైర్మన్‌కు సన్మానం చేస్తున్న మామిడిగొంది గ్రామస్తులు

ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్‌కు సన్మానం

పోలవరం అక్టోబరు 10: టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ ఏపి స్టేట్ ట్రైబల్ ట్రైకార్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మామిడిగొంది పునరావాస గ్రామస్థులు గురువారం పూలమాలలు వేసి సన్మానం చేశారు. గ్రామ పెద్ద మడకం శ్రీరాములు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన గిరిజన విద్యావంతుడు గిరిజన జాతికి చైర్మన్ కావడం గర్వకారణమన్నారు. గిరిజన ప్రభుత్వ ఉద్యోగులు, సర్పంచ్‌లు కోటం బాబూరావు, కలుం బాపిరాజు, కొక్కెర వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు మడకం శ్రీరాములు, బొరగం బుల్లిదొర, మడకం సంకురుదొర, బొరగం రామారావు గ్రామస్థులు, పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానం నిర్వహించి అభినందనలు తెలిపారు.

14న ఐటీఐలో అప్రంటిస్ మేళా

ఏలూరు అర్బన్, అక్టోబరు 10: సత్రంపాడు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ఈ నెల 14న ఉదయం 9 గంటల నుంచి పీఎంఎస్ఏఎం అప్రంటిస్ మేళా నిర్వహిస్తున్నట్టు ఐటీఐ ప్రిన్సిపాల్ పి.రజిత గురువారం తెలిపారు. జిల్లాలోని పారిశ్రామిక సంస్థలు తమ కంపెనీల్లో ఉద్యోగ నియామకాలకు హాజరవుతాయని వివరించారు. ఎస్ఎస్‌సీ పాస్/ఫెయిల్, ఐటీఐ డిప్లమా లేదా ఏదైనా వృత్తివిద్యాకోర్సు చేసిన అభ్యర్థులు అప్రంటిస్ మేళాకు హాజరుకావచ్చన్నారు. విద్యార్హత, ఇతర ధ్రువపత్రాలు, ఐడీ ప్రూఫ్, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఐటీఐ కార్యాలయ ఫోన్ నెంబరు 08812-230269లో సంప్రదించాలన్నారు.

అనారోగ్యంతో ప్రయాణికుడి మృతి

ఏలూరు క్రైం, అక్టోబరు 10: అనారోగ్యంతో బాధపడు తున్న ప్రయాణికుడు ఏలూరు బస్టాండ్‌లో మృతి చెందాడు. తాడేపల్లిగూడెం మండలం పాతూరులో సుబ్రమణ్యేశ్వర స్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న రంకిరెడ్డి శ్రీనివాస చక్రవర్తి అలియాస్ చిన్న (45)కు వివాహం కాలేదు. అనారోగ్యంతో ఉంటున్నాడు. ఈనెల 9న ఏలూరు కొత్త బస్టాండ్ 15కు వచ్చాడు. బస్టాండ్‌లో 15వ నెంబర్ ప్లాట్ ఫాం ఐరన్ బెంచీపై కూర్చుని మృతి చెందాడు. గురువారం ఉదయం ఈ సమాచారం ఏలూరు త్రి టౌన్ పోలీసులకు అందడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనారోగ్యంతో మృతి చెందాడని ప్రాథమికంగా గుర్తించారు.

లారీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఇసుక రవాణాతో ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి

కుక్కునూరు, అక్టోబరు 10: లారీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. మండలంలోని ఇబ్రహీంపేట ఇసుక ర్యాంప్ నుంచి జరిగే ఇసుక సరఫరాను స్థానిక లారీలతో రవాణా చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి సాయికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కుక్కునూరులో డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇసుక ర్యాంప్‌లలో బయట ప్రాంతాల నుంచి వచ్చిన లారీలతో ఇసుక రవాణా జరుగుతుందన్నారు. స్థానికంగా ఉంటున్న లారీలకు పనులు లేకపోవడంతో డ్రైవర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రభుత్వం స్థానిక లారీ కార్మికులకు అవకాశం కల్పించాలన్నారు. సమావేశం లో వలి బాషా, ఎల్లయ్య మల్లేష్, రవి, కాశి, నాగరాజు, నిర్మల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు రూరల్, అక్టోబరు 10: నగర, రూరల్, ఆటో కార్మికులకు, హనుమాన్ జంక్షన్, అప్పనవీడు, ఆటో కార్మికుల మధ్య ట్రాన్స్‌పోర్టు వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ గురువా రం పాత బస్టాండు నుంచి ఆటోలతో విజ్ఞాపన యాత్ర నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సముద్రాల లీలాకృష్ణ, గౌరవ అధ్యక్షుడు గూడవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు నగరం, రూరల్ ఆటో కార్మికులు సుమారు 5వేల మంది జీవనోపాధి పొందుతున్నారని, ఏలూరు నుంచి అనేక ప్రాంతాలకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. హనుమాన్‌జంక్షన్, అప్పనవీడు నుండి ఏలూరు వచ్చే ఆటో కార్మికులకు నగరంలో మెయిన్ బజారు, కర్లవంతెన, ఫైర్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో వారికి ట్రాన్స్‌పోర్టు సక్రమంగా కల్పించినట్లు తెలిపారు. ఏలూరు ఆటో కార్మికులు జంక్షన్, అప్పనవీడు, ట్రాన్స్‌పోర్టు చేసేటప్పుడు సౌకర్యాలు లేకుండా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఏలూరు ఆటో కార్మికుల పై దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను సానుకూలంగా పరిష్క రించుకుందామని సీఐటీయూ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యద ర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ సమస్య పరిష్కార మార్గంగా కార్మిక సంఘాలు ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సెక్రటరి బాబురావు, ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, సీతారాం, బి.అప్పారావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డీపీవోను కలిసిన కంప్యూటర్ ఆపరేటర్ సంఘ నేతలు

ఏలూరు రూరల్, అక్టోబరు 10: జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీక రించిన కె.అనురాధను ఏపీ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఉమ్మడి జిల్లా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను డీపీవో దృష్టికి తీసుకువెళ్ళారు. పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనం రూ.15వేల నుంచి రూ.18,500 పెంచటం జరిగిందని, పెంచిన జీతాన్ని కమిషనర్ ఇచ్చిన జీవోను క్రిందిస్థాయి పంచాయతీల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గారావు, కోశాధికారి లావణ్య, కార్యదర్శులు డి.ఆదిత్య, ఎస్.కె వల్లీబాబా, జి.ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన డీపీవో, డ్వామా పీడీ

ఏలూరు సిటీ, అక్టోబరు 10: ఇటీవల జరిగిన బదిలీల్లో జిల్లా పంచాయతీ అధికారి గా నియమితులైన కె.అనూరాధ, డ్వామా పీడీగా నియమితులైన కె.వెంకట సుబ్బారావు గురువారం జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీని కలిశారు. ఆయా శాఖలకు సంబంధిం చిన అంశాలుపై జడ్పీ చైర్‌పర్సన్‌తో చర్చించారు. డీపీవో, అనూరాధ, డ్వామా పీడీ సుబ్బారావు జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీకి పూల మొక్క అందించారు.

రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సమావేశం

ఏలూరు క్రైం, అక్టోబరు 10: స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ జిల్లా కార్యాలయంలో చైర్మన్ బీవీ.కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశాన్ని నిర్వహిం చారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే రక్తదాన శిబిరాలు, తలసేమియా బాధిత చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స, ఉచిత వైద్య శిబిరాలు, గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలలో టార్పాలిన్లు, కిచెన్ సెట్లు, హైజీన్ కిట్లు, దుప్పట్లు వంటి సహాయక సామగ్రి తదితర అంశాలపై చర్చించామన్నారు. అనంతరం రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటం నివాళులర్పించారు. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటన్నారు. ఆయన ఆస్తిలో ఎక్కువ శాతం సామాజిక సేవా కార్యక్రమాలకే వినియోగించిన గొప్ప మానవతామూర్తి రతన్‌టాటా అన్నారు. జిల్లా కార్యదర్శి కెవి సీతారామ్, రేపూరి శివ ప్రసాద్, వరప్రసాదరావు, సభ్యులు ఆర్ఎస్ఆర్ బుజ్జి, బిఆర్‌సిహెచ్ నారాయణ, టి.రామారావు, పాలడుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత న్యాయ సహాయం

ఏలూరు క్రైం, అక్టోబరు 10: మానసిక విభిన్న ప్రతిభావంతులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ అన్నారు. తంగెళ్ళమూడి ప్రాంతంలో మానసిక విభిన్న ప్రతిభావంతుల హోమ్‌ను ప్రపంచ మానసిక విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సందర్శించారు.

రతన్ టాటా మృతికి సంతాపం

కైకలూరు, అక్టోబరు 10: రతన్ టాటా మృతికి కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన రావు సంతాపం తెలిపి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మానసిక వత్తిడిని జయించాలి

కైకలూరు, అక్టోబరు 10: మానసిక వత్తిడిని జయించి ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రయత్నించాలని కైకలూరు సీనియర్ న్యాయ సేవాధికారిణి వీవీఎస్‌వీ లక్ష్మీ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీతనపల్లి పీహెచ్‌సీలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి అన్నపూర్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

● నూజివీడు : మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అవగాహన నిర్వహించిన కార్యక్రమానికి నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదకాశీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం మానసిక వైకల్యం కలిగిన వారికి అందిస్తున్న పథకాలు, చట్టపరంగా వారికి అందుతున్న రక్షణ గురించి వివరించారు. న్యాయవాదులు, సూపరింటెండెంట్ నరేంద్ర సింగ్ పాల్గొన్నారు.

పర్యాటక సంస్థ డైరెక్టర్‌గా వినోద్ ప్రమాణ స్వీకారం


వినోద్‌ను అభినందిస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

ముదినేపల్లి, అక్టోబరు 10 : ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ముదినేపల్లికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కొడాలి వినోద్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఆయన చేత అధికారులు ప్రమాణస్వీకారం చేశారు. సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీతోపాటు పలువురు డైరెక్టర్లు వినోద్‌ను అభినందించారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఫోన్‌లో వినోద్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సంస్థ పాలక వర్గం చొరవ చూపాలని మంత్రి తెలిపినట్లు వినోద్ చెప్పారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ముదినేపల్లి, అక్టోబరు 10 : ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు జరుగుతున్న శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. మండలంలోని 32 పంచాయతీల ఉప సర్పంచ్‌లు, 128 మంది వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టంలోని అంశాలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, పరిపాలన విధానాలపై ఎంపీడీవో వై.రామకృష్ణ, ఈవోపీఆర్డీ అశోక్ శిక్షణ ఇచ్చారు. పంచాయతీల సాధారణ పరిపాలనతోపాటు నిధుల వినియోగంపై తెలుసుకోవటం, ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలులో కూడా ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

రహదారికి మరమ్మతులు

కలిదిండి, అక్టోబరు 10 : అధ్వానంగా ఉన్న చినతాడినాడ- కలిదిండి ప్రధాన రహదారికి రాష్ట్ర చేపల రైతు సంఘ అధ్యక్షుడు తాడినాడ బాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టారు. రహదారిపై పడిన గోతులను ఎక్స్‌వేటర్‌తో చదును చేసి కంకరతో పూడ్చుతున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు సొర్రా అరవింద్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మోకా వెంకటేశ్వరరావు, టీసీ సపెల్ కార్యదర్శి పరసా మురళీకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ కొల్లాటి శ్రీను నాయకులు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు

ముదినేపల్లి, అక్టోబరు 10 : స్నేహితుడి భార్యను లైంగికంగా ఇబ్బందులకు గురి చేసిన ఘటనలో నిందితుడైన దేవపూడికి చెందిన ఉయ్యూరు నాగయ్యను గురువారం అరెస్టు చేసి కైకలూరు కోర్టులో హాజరుపర్చగా, మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ వెంకట్ కుమార్ తెలిపారు.

మాంసం దుకాణాలను తొలగించాలి

ముసునూరు, అక్టోబరు 10: రమణక్కపేట గ్రామ పంచాయితీ పరిధిలోని కండ్రికలో ప్రభుత్వ స్థలాన్ని అక్రమించి, నిర్మించిన మాంసం దుకాణాలను తొలగించాలని స్థానికులు గురువారం ఎంపీడీవో రాణికి వినతపత్రం అందజేశారు. ఈ మాంసం దుకాణాల వద్ద ఉన్న మంచినీటి బోరులోకి వర్షం కురిసినప్పుడు వ్యర్థాలకు సంబంధించిన ఊట దిగి నీరు కలుషితం అవుతుందన్నారు. ఈ నీరు తాగుతున్న ప్రజలు అనారోగ్యానికి గురవు తున్నారని మాంసం దుకాణదారులు మంచినీటి కుళాయికి మోటారు బిగించి నీరు వాడటం వల్ల ఇళ్లకు నీరు సక్రమంగా రావడం లేదన్నారు. జి.అఖిల్, గణేష్, నాగరాజు, ఏసు, కిరణ్ ఉన్నారు.


కోట మహిషాసురమర్దినిఅమ్మవారు


అమ్మవారిని దర్శించుకుంటున్న కామినేని

కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కామినేని

కలిదిండి, అక్టోబరు 10 : గ్రామంలోని కనకదుర్గమ్మను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు వేద పండితులు స్వాగతం పలికారు. దుర్గాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వి.శ్రీనివాస్ చౌదరి, డీసీ మాజీ చైర్మన్లు ఎం.భోగేశ్వరరావు, పి.సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు. సంతోషపురం, మూల్లంక, కోరుకొల్లు, తాడినాడ దుర్గమ్మ ఆలయాల్లో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

● ముదినేపల్లి : దేవపూడిలోని విజయదుర్గాదేవి కాళికాదేవిగా, పెయ్యేరులోని కనకదుర్గమ్మ, గురజ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు కనకదుర్గాదేవి అలంకరణలో దర్శనమిచారు. బొమ్మినంపాడు దుర్గమ్మ తల్లి ఆలయంలో విశేష పూజలు చేశారు.

● నూజివీడు : కోట మహిషాసురమర్దిని అమ్మవారు భక్తులకు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు సత్యనారాయణచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.